క్లుప్తంగా

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 19, వంకాయ 18, బెండ 45, పచ్చి మిర్చి 55, కాకర 45, బీర 40, క్యాబేజి 11, ఫ్రెంచిబీన్స్ 55, క్యారెట్ 19, దొండ 35-39, చిక్కుడు 55, గోకర 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలు 17, దోస 28, సొర 9, పొట్ల 15, ఉల్లి 14 చామగడ్డ 55 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

ఘనంగా 'బచ్‌పన్' స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో పాల్గొన్న రూపారెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ పాఠశాల స్నాతకోత్సవ సంబురాలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ రీజనల్ డైరెక్టర్స్ కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి చిన్నారులే రేపటి దేశ ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులని, వీరి చేతుల్లోనే దేశ పురోభివృద్ధి ఉందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి: వంగా



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీ పోచమ్మ ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలయ పునర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... చంపాపేట డివిజన్‌వాసుల ఆరాధ్య దైవమైన పోచమ్మ తల్లి ఆలయాన్ని పునర్ నిర్మించాలని సంకల్పించిన దాతల కృషి అభినందనీయమన్నారు. కోయిలకొండ సత్తయ్య కుమారులు ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల కృష్ణగౌడ్, సభ్యులు రాజుగౌడ్, సత్తయ్య, లక్ష్మయ్య, మల్లేష్‌గౌడ్, విశ్వనాథ్, కోయలకొండ సునీల్, సాయి, జగదీష్‌గౌడ్, ఆల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మంత్రిపై ఆరోపణలు తగదు'

దిల్‌సుఖ్‌నగర్: మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు పటోళ్ల కార్తీక్‌రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ సీనియర్ నేత కొత్త మనోహర్ రెడ్డికి తగదని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, మురుకుంట్ల అరవింద్ శర్మ, ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఆర్‌కేపురం గ్రీన్‌హిల్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ... ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలే తప్ప పత్రికా ముఖంగా ఆరోపణలు చేయరాదని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర కరపత్రం ఆవిష్కరణ



మన్సూరాబాద్: జడ్జెస్‌కాలనీలోని శివాలయ గోశాల వద్ద ఆదివారం హనుమాన్ చాలీసాను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. శివాలయ గోశాల నుంచి బాలాపూర్ దేవతల గుట్ట వరకు శోభాయాత్ర చేపడుతున్నట్లు నిర్వాహకుడు గోరకంటి వినోద్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో నేతలు వెంకటేశం, మల్లికార్జున్, గోవింద్‌రెడ్డి, వెంకన్న, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.



సహారాస్టేట్స్‌కాలనీ కల్యాణి బ్లాకుల్లోని ఇళ్ల వెనుక నుంచి ప్రవహిస్తున్న మురుగు



కల్యాణి బ్లాకులోని తాగు నీటి పైప్‌లైన్ గుంతలో చేరిన మురుగు

మురుగు సమస్య తీరేనా?

సహారాస్టేట్స్‌కాలనీ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- కాలనీవాసులకు తప్పని ఇబ్బందులు
- ప్రబలుతున్న వ్యాధులతో పరేషాన్
- సమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం
- అధికారులతీరుపై సర్వత్రా ఆగ్రహం

మన్సూరాబాద్: ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిన చందంగా తయారవుతోంది సహారాస్టేట్స్ కాలనీవాసులు పరిస్థితి. ఎగువ ప్రాంతాల్లో ఉన్న కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ మురుగు సహారాకాలనీలోని కల్యాణి బ్లాకులను ముంచెత్తుతోంది. రెండు నెలలుగా నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సహారాకాలనీ కాస్తా డ్రైనేజీ మురుగులో కూరుకుపోయిందంటూ స్థానికులు వాపోతున్నారు. మురుగు నుంచి వస్తున్న దుర్గంధంతో పలువురు రోగాలబారిన పడుతున్నారు. పై కాలనీలో విరివిగా అపార్ట్‌మెంట్లు వెలుస్తుండటం, అందుకనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసుల ఇబ్బందులు రోజురోజుకూ అధికం అవుతోంది.



వివేకానందనగర్‌కాలనీలోని ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు

కాలనీలోని కల్యాణి ఆపార్ట్‌మెంట్లలోని బ్లాక్ 2, 3, 6, 7లలో డ్రైనేజీ మురుగు నిండిపోతుంది. వివేకానందకాలనీలో సరిపడా డ్రైనేజీ వ్యవస్థ లేనందున డ్రైనేజీ మురుగు పొంగిపొర్లుతూ సహారాకాలనీలో నిండిపోతుంది. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకుండా జీహెచ్‌ఎంసీ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయడంతో డ్రైనేజీ మురుగు కాలనీలోని ఖాళీ స్థలంలోకి చేరుతోంది.

రెండు నెలలుగా...



కాలనీలో గడచిన రెండు నెలలుగా డ్రైనేజీ మురుగు మా ఇంటిలోకి చేరుతోందని ఫిర్యాదు చేస్తే వచ్చి చూసిన అధికారులు చర్యలు చేపడుతామంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారని, నేటికి సమస్య పరిష్కారం కాలేదు. సహారా కాలనీ మెయింటనెన్స్ కమిటీ పెద్దలకు వివరించిన సమస్య పరిష్కారం కాలేదు. నిత్యం డ్రైనేజీ మురుగుతోనే జీవనం సాగిస్తున్నాం. తీవ్ర దుర్గంధంతో ఇంటిలో ఉండలేకపోతున్నాం. కల్యాణి 2,3, 7, 8 బ్లాక్‌లలోని పలువురు అనారోగ్యం పాలయ్యారు. సమస్యను త్వరగా పరిష్కరించాలి.

- వేముల ఆనంద్

'ఆక్యుపెన్సీ' ఎలా ఇస్తారు?



వివేకానందనగర్ కాలనీ విరివిగా అపార్ట్‌మెంట్లను అనుమతులిచ్చి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండానే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీచేస్తున్నారు. దీంతో సహారాకాలనీ మునిగిపోతుంది. వివేకానందనగర్‌కాలనీ యూఎల్‌సీ పరిధిలో ఉండగా యూఎల్‌సీ ఫీజులు చెల్లించకుండనే టౌన్‌ప్లానింగ్ అధికారులు అపార్ట్‌మెంట్లకు అనుమతులిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటయ్యేదాకా అనుమతులు ఇవ్వొద్దంటున్నా పట్టించుకోకుండా ఇచ్చేస్తున్నారు.

- కొప్పుల నర్సింహారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్

ఆరోగ్య సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలి



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మలక్‌పేట: ఆరోగ్యాన్ని సంరక్షించుకునే విషయంలో పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మూసారంబాగ్ శాలివాహననగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్కులో ప్రాణహిత ఆస్పత్రి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ విభాగం సౌజన్యంతో క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. బీజేపీ సీనియర్ నేత బొక్క మధుసూదన్‌రెడ్డి, వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ యాదవ్, కోశాధికారి సదానంద్, డాక్టర్లు ప్రియాంకారెడ్డి, రాహుల్‌రెడ్డి, అనిల్‌కుమార్, కృష్ణ, వాకర్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రాజేశ్వర్, నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



సింధూజాను సన్మానిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 633వ ర్యాంక్ సాధించిన తల్లాడ సింధూజాను ఆదివారం తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా నాగోలు తన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ... డాక్టర్‌గా రాణించి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సింధూజా తల్లిదండ్రులు సోమయ్య, రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి



మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎల్లయ్య

హస్తినాపురం: మహిళలు తమ హక్కుల కోసం మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం నాటి నిజాం దొరలు, దేశ్‌ముఖ్‌ల పీడనలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చారని సీపీఎం ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఏలేటి ఎల్లయ్య అన్నారు. ఆదివారం హస్తినాపురంలోని నందనవనంలో మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తెలంగాణ ప్రాంతంలో రాణీరుద్రమదేవి, సమ్మక్క, సారలమ్మల తర్వాత అంతపెద్ద ఘనకీర్తిని సాధించిన మహోన్నత పోరాట యోధురాలు అని అన్నారు. కార్యక్రమంలో నందనవనం శాఖ కార్యదర్శి రమావత్ పాండునాయక్, ఎల్.లక్ష్మణ్, పి.శ్రీనివాస్, కృష్ణ, బుచ్చమ్మ, అంజమ్మ, మల్లేశ్వరి, లక్ష్మీదేవి, ఇంద్ర పాల్గొన్నారు.

వైద్య శిబిరాల నిర్వహణ భేష్

మన్సూరాబాద్: సహారాస్టేట్స్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో సహస్ర ఫిజియో రిహాబ్ అండ్ పాలిక్లీనిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీ నేతలు శ్రీకాంత్, సయ్యద్‌జానీ, రాఘవేందర్, గంగదాసు కృష్ణారెడ్డి, జగత్‌రెడ్డి, రాపోలు విశ్వనాథం, వెంకటాద్రి, శీనయ్య, వైద్యులు డాక్టర్ లక్ష్మీనర్సింహా, డాక్టర్ శ్రీనివాసులు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించరూ...




ఎన్టీఆర్ నగర్‌లో పేరుకుపోయిన చెత్త

దిల్‌సుఖ్‌నగర్: కాలనీలు, బస్తీలను అందంగా తీర్చిదిద్దుతున్నామని చెబుతున్న కార్పొరేటర్లు, అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు. ఇందుకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది కాలనీలలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం.

- ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఏ కాలనీలో చూసినా పేరుకుపోయిన చెత్త దర్శనమిస్తోంది. పేదలు నివసించే ఎన్టీఆర్ నగర్‌లో కుప్పలు కుప్పలుగా చెత్త పేరుకుపోయిన చెత్తను తీసుకెళ్లక పోవడంతో అవికాస్తా కుళ్లి దుర్వాసన వెదజల్లుతోంది. పేదల బస్తీ అని అనుకున్నారేమో అటువైపు అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు.
- అల్కాపురి, మార్గదర్శికాలనీ, మల్లికార్జుననగర్ తదితర ప్రధాన రహదారుల పక్కగా చెత్త పేరుకుపోవడంతో అటునుంచి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలలో చెత్తను తొలగించకపోవడంతో రోడ్లపై చెత్త దర్శనమిస్తోంది.
- సిబ్బంది నామమాత్రంగా కాలనీలను శుభ్రం చేసి ఎక్కడి చెత్తను అక్కడే వదిలేసి వెళ్తున్నారు. కొన్ని రోజులైనా చెత్తను తొలగించకపోవడంతో కుప్పలుగా పెరిగిపోయింది.
- అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీవాసులు అనారోగ్యాల భారిన పడకముందే కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఆరోగ్యాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా మోర్చా లీగల్ సెల్ కన్వీనర్‌గా వీణ



మన్సూరాబాద్: బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మహిళా మోర్చా లీగల్ సెల్ కన్వీనర్‌గా వనస్థలిపురానికి చెందిన వరకాల క్రీస్తు వీణను నియమితులయ్యారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఎస్.కృష్ణవేణి జారీ చేసిన ఉత్తర్వులను పార్టీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆదివారం ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో వీణకు అందజేశారు. ఈ సందర్భంగా వీణ మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సత్వర పరిష్కారానికి ఉద్యమాలు చేపడతామన్నారు. సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి దాతల చేయూత భేష్



బస్ షెల్టర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: బస్ షెల్టర్ నిర్మాణానికి దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ హస్తినాపురం తూర్పు ఫేజ్-1 కాలనీలో సాగర్ రహదారిపై దాత రామాంజనేయులు సహకారంతో నూతనంగా బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఆ బస్ షెల్టర్‌ను ఆదివారం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు అనిల్ చౌదరి, వేములయ్యగౌడ్ లతా ఆనంద్‌రాజ్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, కాలనీ నేతలు భూపతిరెడ్డి, కృష్ణయ్యగౌడ్ అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభకు పదును



సోలార్ సిటీ మోడల్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎల్‌బీనగర్: పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతతోపాటు ప్రతిభకు పదును పెట్టినట్లు అవుతుందని హయత్‌నగర్ ఎంఈఓ హీర్యానాయక్ అన్నారు. ఆదివారం వనస్థలిపురంలోని అక్షర పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను అక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వాహకుడు వి.అశోక్‌రెడ్డితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. చిన్నారులు ప్రదర్శించిన మోడల్ పాఠశాల, నాగార్జున సాగర్ డ్యాం, సోలార్ సిటీ, అగ్ని పర్వతం నుంచి లావా ప్రవాహం, అయస్కాంత క్షేత్రంతో విద్యుత్ తయారీ, టర్బైన్ విద్యుత్ తయారీ, వీధి దీపాల టైమర్ వంటి ప్రదర్శనలు ఆహూతులను ఆలోచింప చేశాయి. కార్యక్రమంలో అక్షర పాఠశాలల ఇంచార్జిలు సాగర్‌బాయి, నాగలక్ష్మి, సత్యవాణి, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూలే ఆదర్శాల సాధనే లక్ష్యంగా కేసీఆర్ పాలన

బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు



పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న కృష్ణమోహన్‌రావు

హయత్‌నగర్: ఆదర్శ దంపతులు జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవితాలు ప్రపంచానికే ఆదర్శమని, పూలే ఆదర్శాల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. హయత్‌నగర్‌లో జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. అందులో భాగంగా ఆదివారం వారి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వకుళాభరణం మాట్లాడుతూ... స్వాతంత్ర్యానికి పూర్వమే కుల మతాలకు అతీతంగా అందరికీ విద్య అందాలనే మహోన్నతాశయంతో పాఠశాలలు నెలకొల్పిన గొప్ప సంఘ సంస్కర్తలు పూలే దంపతులు అని కొనియాడారు. బీసీ సంఘం జాతీయ నాయకుడు దుండ్ర కుమార్ స్వామి మాట్లాడుతూ... కుల వివక్షత, నిరక్షరాస్యత ఉన్న రోజుల్లో పూలే దంపతుల సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. నాయకులు ఈశ్వరమ్మ యాదవ్. శ్రీనివాస్‌యాదవ్, కదారి యాదగిరి, బాబా యాదవ్, ఉమా యాదవ్, ఆహ్వాన సంఘం నాయకులు పారంద స్వామి, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి తిరుకల్యాణం

మన్సూరాబాద్: విజయశ్రీకాలనీలోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం రాత్రి 7 గంటలకు శ్రీవారి తిరు కల్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటలకు రథోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మార్గం రాజేష్, భీమిడి నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, లోకేష్‌గౌడ్, కొండల్‌రావు, నర్సింహాచారి, రామచందర్, కిరణ్ పాల్గొన్నారు.



మురుగు సమస్యను త్వరలో పరిష్కరిస్తా: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కాలనీవాసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాగోలు: బండ్లగూడ శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను త్వరలో పరిష్కరిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలసి కాలనీలోని మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారి రమేష్‌బాబుకు ఫోన్ చేసి కాలనీలో వరద నీరు, డ్రైనేజీ నీరు రాకుండా వెంటనే పైప్‌లైన్ వేయాలని సూచించారు. త్వరలోనే టెండర్ పిలిచి పనులు మొదలు పెడదామని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం సెక్రటరీ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్, కాలనీ సభ్యులు రామ్మోహన్ శర్మ, సీతారామాచార్యులు, కిషన్, పురుషోత్తమ్ రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విలువలను భావితరాలకు తెలియజేయాలి



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

మన్సూరాబాద్: సంస్కృతి, సంప్రదాయ విలువలను భావితరాల వారికి తెలియజేయాలని త్రిదండి రామానుజ దేవనాథ్ జీయర్ స్వామి అన్నారు. శ్రీవైష్ణవ సేవా సంఘం, తెలంగాణ, ఎస్వీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ చంద్రపురికాలనీలోని శ్రీవైష్ణవ సందనంలో ఆదివారం ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శోభకృత్ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ, కవి, పండిత సత్కారాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి దేవనాథ్ జీయర్‌స్వామితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు కేవీ రమణాచారి, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచార్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఉగాది పురస్కారాలు, కవి, పండిత సత్కారాలను నిర్వహించారు. ఎస్వీఎస్ ట్రస్ట్ చైర్మన్ యాదగిరాచార్యులు, కార్యదర్శి చిలుకమర్రి లక్ష్మీనాథాచార్యులు, శ్రీవైష్ణవి సేవా సంఘం, తెలంగాణ అధ్యక్షుడు ఎస్టీ చారి, ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్, కోశాధికారి సముద్రాల బద్రీనాథ్, శ్రీభాష్యం యదుమోహన్, కె.వెంకటాచార్యులు, డాక్టర్ ఆచార్య వేణు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.